కర్నూలు | నంద్యాల వార్త

29 సెప్టెంబర్ 2025 సోమవారం పేజీలు 4

శాకాంబరి అలంకరణలో వాసవీ కన్యకా పరమేశ్వరి

గడివేముల, సెప్టెంబరు28, ప్రభాతవార్త;

- అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శన

- వీక్షకులను అలరించిన భరతనాట్య ప్రదర్శ

మండలకేంద్రమైన గడివేములలోని స్థానిక అమ్మవారి శాల నందు ఆదివారంనాడు శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకంబరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే ప్రత్యేకంగా అలంకరించిన రాధా మాధవుల అలంకరణ ఆర్యవైశ్య సోదర సోదరీమణులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రాజరాజేశ్వరిదేవి కుంకుమార్చన, అమ్మవారి అష్టోత్తరం గావించారు. అనంతరం తీర్థ ప్రసాద పంపిణీ చేసి మహా మంగళహారతి నివేదించారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉదయగిరి శివయ్య, గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తా, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారంనాడు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తా ఆధ్వర్యంలో నంద్యాల నుంచి వచ్చిన చిన్నారులతో భరతనాట్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు పలు భక్తి పాటలకు భరతనాట్య నృత్య ప్రదర్శన చేసి భక్తులను, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉదయగిరి శివయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తాలు మాట్లాడుతూ చిన్నారులు నృత్య ప్రదర్శనలు బాగా చేశారని, మున్ముందు ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

అనంతరం బహుమతుల ప్రదానం చేశారు. ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

శాకాంబరిదేవిగా దర్శనమిచ్చిన.. అమ్మవారు

రుద్రవరం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :

రుద్రవరంలోని కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఆదివారం ప్రకృతి ప్రసాదించే ఆకుకూరలు,కూరగాయలతో నిండిన రూపంలో భక్తులకు శాఖాంబరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. శాఖాంబరి దేవి అమ్మవారు దుర్గాదేవి అంశం. శాఖ అంటే కూరగాయలు , ఆకుకూరలే. అంభరి అంటే వాటిని దరించిన తల్లి అని అర్థం. కరువు కాటకాల సమయాల్లో స్వయంగా ఆహారాన్ని అందించే అన్నపూర్ణాదేవి రూపంగా కూడ అమ్మవారిని భక్తులు కొలుస్తారు. రుద్రవరంలో అమ్మవారి అలంకరణ కోసం ప్రత్యేకంగా వచ్చి పూజారులు వేల్, సెల్వంలు వివిధరకాల కూరగాయాలు, ఆకు కూరలతో అమ్మవారిని సుందరంగ ముస్తాబు చేశారు. అర్చకులు రామడుగు కౌశివిశ్వనాథ వర్మ, శేషఫణిశర్మ, వారణాసిగోపి శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి అంగరంగవైభవంగా పూజలు నిర్వహించారు. అభిషేకం, కుంకుమార్చన, వాసవీ మాతపారాయణం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతీ, ప్రసాద వితరణ చేశారుఈ పూజా కార్యక్రమాలకు ఉభయదారులుగా నల్లగట్ట వెంకటేశ్వర్లు(క్లాత్‌మర్చంట్), బింగమల్లకాంతారావు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరిం చారు. ఆర్యవైశ్యసంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యా నారాయణ, కోశాధికారి పెరుమాల్ల నరసింహయ్య, కార్యదర్శి పాలూరుసుబ్రమణ్యం, కమిటీ సభ్యులు, యువజనసంఘం సభ్యులు పాల్గొన్నారు. రుద్రవరం,పరిసర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో ఆర్య వైశ్యులు తరలివచ్చి అమ్మవారిని దర్శించారు. భక్తులందరికీ దేవస్థానం తరపున అన్నప్రసాద వితరణ చేశారు.

రాజకీయాల్లో..లోపించిన విలువలు..!

విద్యార్థి యూనియన్ ఎన్నికలపై నిషేధం.. ఫలితంగా పాలకుల్లో స్వార్థం, అవినీతి, కళాశాలల్లో ఎన్నికలు జరపాలని డిమాండ్..

కర్నూలు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

కళాశాలల్లో విద్యార్థి యూనియన్ ఎన్నికలు నిషేదించిన ఫలితంగా నిజాయితీ గల రాజకీయ నాయకత్వ లోపం కనిపిస్తుంది.అనేక కుట్రలతో ఈ ఎన్నికల నిషేధం జరిగింది. రాజకీయ నాయకులు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, కార్పొరేట్ శక్తులు కలిసి తమదోపిడి కోసం మూడు దశదబ్దాల క్రితం ఈ కుట్రలకు తెర లేచింది. ఆనాటి నుండి నేటివరకు అన్నింటా దోపిడీ జరుగుతుంది. విద్యార్థిసంఘాలు, విద్యార్థులు సంఘాటీత పోరాటాలు కరువాయ్యాయి.ప్రైవేట్, కార్పొరేట్ సంస్థల దోపిడీ ప్రశ్నించే పరిస్థితులు లేవు.రాజకీయాల్లో నీతి, నిజాయితీ, విలువలు లోపిస్తున్నాయి. అధికార పక్షమైన, ప్రతిపక్షమైన ఒకటేనని విమర్శలున్నాయి. అదికారంలోకి వచ్చాక అందిన కాటికి దోచుకుని దాచుకోవటమే పనిగ పెట్టుకున్నారు. తరతరాలు తిన్న తరగని సంపదన కూడ పెడుతున్నారు. అంతే కాకుండ తర్వాత తమ వారసులను రాజకీయ అరంగ్రేటం చేస్తున్నారు. ధనవంతులు, పెట్టుబడి దారులు, కార్పోరేట్ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, ఖునికోర్లు, మహిళలపై అత్యాచారాలు కేసులు ఉన్నారు వాళ్ళు, ఆర్థికనేరస్తులు, చట్ట సభల్లో (శాసనసభ, పార్ల మెంట్) ప్రవేశిస్తున్నారు. ఫలితంగా వారి కనుకూలమైన చట్టాలు చేసి పెట్టుబడి దారులకు, పారిశ్రామిక, కార్పొరేట్ సంస్థలకు మేలు చేస్తున్నారు. ఫలితంగా పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం తలపెడుతున్నారు. ఒకప్పుడు పరిస్థితులు ఇందుకు భిన్నంగ ఉండేవి . శాసనసభ, పార్ల మెంట్లలో వామ పక్ష వాదులు, సోషలిస్టులు, అబివృద్ధి కాములు, నిస్వార్థ పరులు ఎమ్మెల్యేలుగ పార్లమెంట్ సభ్యులుగ ఉండేవారు. పేద మధ్య తరగతి ప్రజలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకొనేవారు. అర్థవంతమైన సుదీర్ఘ చర్చలు, ప్రసంగాలు చేసేవారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు.

రాజకీయ కక్షలతో భూతు పురాణాలు, వ్యక్తిగత ఆరోపణలు, నిందలతో ఆసెంబ్లీ లోపల, భయట చూస్తున్నవే. ముఖ్యంగ తెలుగు రాష్ట్రాల్లో ఈ కల్చర్ పెరిగి పోయింది. ఆంధ్ర ప్రదేశ్ ఈ దుష్ట సంస్క్ృతి ఎప్పుడూ లేని విధంగ వ్యక్తిగత దూషణలు, నిందలు పెరిగి పోయాయి. గత మూడు దశాబ్దాల నుండి ఈ మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పాలి. స్వాతంత్ర్యం అనంతరం కమ్యూనిష్టులు, సోషలిస్టులు, కాంగ్రెస్, స్వాతంత్ర సమర యోధులు ప్రభావం 1990 దశకం ఉండేది. ఆ తర్వాత అంతర్భాతీయంగ వచ్చిన ఆర్థిక సరళీకృత విధానాలు అమలు చేసిన ఫలితంగా అన్ని రంగాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగ విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయి, కళాశాలలు, యూని వర్సిటళ్లలో విద్యార్థి యూనియన్ ఎన్నికలపై నిషేధం విధించటం దశాబ్దాలుగా జరుగుతున్న ఎన్నికల పై బ్యాన్ చేయటం రాజకీయ పాలకుల కుట్రలో భాగం. విద్యార్థులు సంక్షేమం. సమస్యలు తదితర విషయాలపై విద్యార్థి యూనియన్ కమిటి కళాశాలల యాజమాన్యాలతో చర్చించేవి. ఈ ఎన్నికలు ఏ.ఐ.ఎస్. యస్, ఎస్.యస్, ఐ.పి.డి.ఎస్.యు, ఆర్‌యస్‌యు, ఎఐడిఎస్ఓ వంటి వామపక్ష విద్యార్థి సంఘాలతో బి.జె.పి అనుబంధ ఎ బి వి పి, కాంగ్రెస్ అనుబంద ఎన్ ఎస్ యు ఐ వంటి విద్యార్థి సంఘాలు పాల్గొనేవి . కర్నూలు నగరంలో కోల్సు,ఎస్.టి.బి .సి, బాల శివ, ఫర్ మెన్, ఉస్మానియా తదితర ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో స్టూడెంట్ యూనియన్ ఎన్నికలు జరిగేవి. జిల్లా వ్యాప్తంగా నంద్యాల, నందికొట్కూరు, ఆత్మకూర్ ,ధోన్, పత్తికొండ, ఆదోని ఎమ్మిగనూరు ప్రాంతాల్లో ఎన్నికల్లో జరిగేవి. అన్ని విద్యార్థి సంఘాలు ఈ ఎన్నికల్లో పాల్గొనేవి. విద్యార్థుల సమస్యలపై బలమైన ఉద్యమాలు జరిగేవి. ఈ

ఉద్యమాల నుండి ఎంతో మంది సమర్థవంతమైన నాయకులుగా ఎదిగారు. తెలుగు రాష్ట్రాలనుండి ఎంతోమంది శాసన సభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారు. చట్ట సభల్లో అడుగుపెట్టారు. విద్యార్థి సంఘాలన్న విద్యార్థి యూనియన్ నేతలన్నా రాజకీయ పార్టీల్లోనూ, విద్యా సంస్థల యాజమాన్యాలకు భయం ఉండేది. కర్నూలు నగరంలో క్రిస్టియన్ విద్యాసంస్థల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా విద్యార్థి సంఘాలు కాపాడాయి. ఎస్. టి.బి.సి కళాశాలకు ఒకప్పుడు విశాలమైన ఆటస్థలం ఉండేది. ఈ స్థలం కాజేయ్యాలని రాజకీయ నాయకుల కన్నులు పడ్డాయి. ఫ్యాక్షన్ రాజకీయాలకు పేరుపొందిన ఒక రాజకీయ నాయకుడు కళాశాల యాజమాన్యంతో కుమ్మక్కై రాత్రికి రాత్రి స్థలాన్ని ఆక్రమించి గోడ నిర్మించాడు. విషయం తెలిసిన విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ఏకమై ఉద్యమించి గోడను కూల్చి వేశారు. విద్యార్థి సంఘాల ఐక్యతను , విద్యార్థుల ఆగ్రహాన్ని చూసిన నాయకుడు తోక ముడిచాడు. అయితే ఆ తర్వాత ఎస్.టి. బి.సి మైదానం ఎలా ఆక్రమణలకు గురయిందో తెలిసింది. ఇదే విధంగ ఇ.సి.ఎం కాంపౌండ్ సైతం ఆక్రమణలు గురయింది. కోట్ల రూపాయల విలువైన ఈ విద్యాసంస్థల స్థలాలు ఆక్రమణలకు, దీర్ఘ కాలిక లీజులతో అపార్ట్మెంట్లు, కమర్నియల్ కాంప్లెక్స్, ఇళ్ళు నిర్మితమై కనుల ముందే స్థలాలు కనుమరుగయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థి యూనియన్ ఎన్నికలు నిర్వ హించాలనే డిమాండ్ పెరుగుతుంది. నీతి, నిజాయితీ నిస్వార్థ రాజకీయ నేతలు రావాలంటే యూనియన్ ఎన్నికలు తప్పనిసరి అనే వాదన వస్తుంది. ప్రజా స్వామ్యంలో సర్పంచు నుండి పార్ల మెంట్ ఎన్నికలు నిర్వహించగ లేనిది విద్యార్థి ఎన్నికలు నిర్వహిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు.

శ్రీమహాచండీ దేవిగా శ్రీకన్యకాపరమేశ్వరీదేవి దర్శనం

నందికొట్కూరు,సెప్టెంబరు 28,ప్రభాతవార్త:

దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి ప్రత్యేక అలంకారంలో మూలవిరాట్ రాజమాతాంగి దేవి, ఉత్సవ మూర్తి శ్రీమహాచండీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయం అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాకులు పాల్గొన్నారు.

పేకాటస్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం - సిఐ రాము

: ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తే తాటతీస్తా

: ఆత్మకూరు అర్బన్ పరిధిలో ఆసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా

: పేకటరాయుల నుంచి రూ.5,400లు స్వాదీనం, 6మందిపై కేసు నమోదు

: జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, డిఎస్పీ రామాంజి నాయక్ అదేశాలతో విస్తృత దాడులు

: అక్రమ వ్యాపారాలకు కొమ్ముకాస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

ఆత్మకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తే అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తే తాట తీయక తప్పదని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము అన్నారు. అర్బన్ పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపి పేకాట రాయుల నుంచి రూ.5,400లు, 6మందిపై కేసు నమోదు చేసి ఆసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసే విదంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆదేశాలతో పేకాట స్థావరాలపై విస్తృతంగా దాడులు కొనసాగిస్తున్నారు. అక్రమ వ్యాపారాలకు కొమ్ముకాస్తే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా, పేకాట ఇతర మత్తు పదార్థాల విక్రయాలు కొనసాగిస్తే గ్రామీణ ప్రాంత ప్రజలు పోలీసులకు సమాచారం అందించే విదంగా ముందుకు రావాలని వివరించారు. ఇళ్ళమద్యలోనే పేకాట స్థావరాలు నిర్వహిస్తే అలాంటి వారిని ప్రజలు గమనించాలని గుర్తు చేశారు. పంట పొలాలో పేకాట స్థావరాలు కొనసాగుతే వెంటనే తమ దృష్టికి తీసుకోని వచ్చే విదంగారైతులు ముందుండాలని తెలిపారు. ప్రస్తుతం ఆత్మకూరు అర్బన్ పరిధిలో జరుగుతున్న ఆసాంఘిక శక్తులపై అర్బన్ సిఐ రాము ఉక్కుపాదం మోపి విస్తృతంగా దాడులు చేస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే విదంగా ముందుకు వెళ్తూన్నారు.

బ్యాంకులకు కొత్తమార్గదర్శకాలు జారీ చేసిన అర్బిఐ

నంద్యాల, సెప్టెంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి :

రిజర్వు బ్యాంకులు అన్ని బ్యాంకకులను కొత్త మార్గదర్శకాలను నూతనంగా జారీ చేసింది. మరణించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాలకు సత్వర సెటిల్మెంట్ చేయాలని అదేశించింది. మరణించిన ఖాతాదారుల బ్యాంకు ఖాతాలు లాకర్లు వాటిలోని వస్తువులను వారి నామినీలకు అప్పగించే సెటిల్మెంట్ ప్రక్రియను బారతీయ రిజర్వుబ్యాంకు (అర్బిఐ) సులభతరము చేసింది. దీనికి సంబందించి కొత్త మార్గదర్శకాలు జదాదరీ చేసింది.వచ్చే ఏడాది మార్చి 31లోగా వీలైనంత త్వరగా ఈ మార్గదర్శకాలు అమలు చేయాలని కోరింది.చనిపోయిన వ్యక్తి బ్యాంకు ఖాతాలోని మొత్తాన్ని నామినీకి జియంట్ ఖాతా అయితే సర్వైవర్కు చెల్లించాలి ఒక వేళ ఖాతాదారు ఎవరినా నామినీగా పేర్కొనక పోయిన డిపాజిట్‌మొత్తం నిర్జత మొత్తానికి లోబడి ఉంటే బ్యాంకులు అమొత్తాన్ని సులభతర పద్దతిలో సెటిల్ చేయాలి.సహకార బ్యాంకులైతే రూ 5లక్షలు లోపు, ఇతర బ్యాంకులైతే రూ 154లక్షలకు గరిష్ట పరిమితి పెట్టుకోవాలి. బ్యాంకుల బోర్డులు అనుమతిస్తే ఇంతకు మించిన మొత్తాన్ని కూడా అనుమతిం చవచ్చు అయితే ఇందుకు వారసత్వ సట్టిఫికేట్ లేదా చ,ట్టబద్ధ వారసుడనే సట్టిఫికెట్ తీసుకురావాలి. చనిపోయిన ఖాతాదారుల నామినీలు వారసుల నుంచి క్లెయిమ్ అందిన 15రోజులోగా సెటిల్మెంట్ పూర్తి చేయాలి.15 రోజులోగా క్లెయిమ్ సెటిల్ చేయక పోతే అందుకు కారణాలు ఏమిటో నామినీ చట్ట బద్ధ వారసులకు తెలియచేయాలి. సహేతుక కారణం లేకుండా అలశ్యం చేస్తే ఖాతాలోని మిగులపై బ్యాంకు అమలు చేస్తున్న వడ్డికి తోడు 4శాతమువార్శిక వడ్డి చెల్లించాలి. లాకరులోనివస్తువుల అప్పగింతలో అలశ్య మైతే రోజుకు రూ 500 ప్రకరాము జరిమానా చెల్లించాలని బ్యాంకు రిజర్వుబ్యాంకు కొత్త అదేశాలు జారీ చెసింది.

సెలవులకు ఊరువెళ్లుతున్నా ఇళ్లు జాగ్రత్త : సిఐ

కోవెలకుంట్ల, సెప్టెంబరు 28,ప్రభాతవార్త :

దసరా పండుగకు ఊరువెళ్లుతున్నారా జరా ఇల్లు జాగ్రత్తం అని సిఐ హనుమంతునాయక్ చెప్పారు అదివారము అయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ దసరా పండుగకు బందువుల, విహారా యాంత్రలకు వెళ్లు సమయంలో మీకు సంబందించిన వస్తువులను జాగ్రత్తంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇటీవల కోవెలకుంట్ల పలు చోరీలు జరుగుతున్నాయి. మద్యప్రదేశ్‌కు చెందిన గ్యాగ్ ఒకటి కోవెలకుంట్లను టార్గెట్‌గా చేసుకుంది చెప్పారు. వారు పగలంతా వీదులో సామాన్య మహిళలు తిరుగు తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి వాటిని రాత్రులు చోరీ చేస్తున్నారని చెప్పారు. వీటిని నివారించడానికి మా సిబ్బంది నిరంతరము పెట్రోలింగు చేస్తునే ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా మీరు పండుగలకు ఇతర ప్రాంతాలకు వెళ్లు సమయంలో మీకు సంబందించిన విలువైన బంగారు ఇతర వస్తువులను బ్యాంకు లాకరుల్లో ఉంచుకోవాలని చెప్పారు. అలాగే మీరు వెళ్లు సమయంలో పోలీసులకు సమాచారము ఇవ్వాలని చెప్పారు. అలాగే చేస్తే అ వీదులో గస్తీ పెంచుతామని చెప్పారు. మీ ఇంటికి సెంటరు లాక్ భద్రంగా వేసుకోవాలని చెప్పారు. మీరు వెళ్లతున్నామని పక్కంటికి వారి చెప్పడము కంటే పోలీసులకు చెప్పితే నమోదు చేసకుంటామని చెప్పారు. అలాగే మీరు వెళ్లతున్న ప్రదేశాన్ని, ఎప్పుడు వచ్చేది సోషియల్ మీడియాలో పట్టకండి అలాగే మీరు ఇంట్లో లేని సమయంలో మీ పని మనుషులు చోరీలకు పాల్పడే అవకాశము ఉందని హెచ్చరించారు. అలాగే మీ వీదులో మీ గ్రామాల్లో ఎవరైన అనుమాన స్పదమైన వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసుకు సమాచారము ఇవ్వాలని కోరారు. మీరుస్వయంగా వచ్చి చెప్పనక్కర లేదు 112కాల్ చేయాలన్నారు. అలాగే బస్సుల్లో ప్రయాణము చేస్తున్న సమయంలో కూడా మీ వంటి మీద ఉన్న నగలు జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు.మీరు ఇంటికి తాళం వేసిన పిదప తాళం కనిపించకుండా డోర్ కటన్

వేయడము మరచిపోవద్ద చెప్పారు. ముఖ్యంగా దసరా పండుగ సమయాల్లోఏ చోరీలు అదికముగా జరుగుతున్నాయని అందుకే పోసులీల సూచనలు పాటించాలని కోరారు,

శ్రీశైలంలో ఏడవరోజు దసరా మహోత్సవాలు

: కళరాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి

శ్రీశైలం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఏడవరోజులో భాగంగా నేడు కళరాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కళరాత్రి అలంకారంలో ఉన్న అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళ హారతులిచ్చారు శ్రీభ్రమ రాంబికాదేవి కళరాత్రి అలంకారంలో అలానే శ్రీమల్లి కార్జునస్వామి అమ్మవారు గజవహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చరు అనంతరం వైభవంగా గ్రామోత్సవానికి బయలు దేరగా ఉత్సవమూర్తుల సంప్రదాయ నృత్యం

నాట్యల నడుమ శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంగా విహారించగా గ్రామోత్సవంగా కదలివస్తున్న శ్రీస్వామి అమ్మవారిని భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవ కార్యక్రమంలో అధికారుల,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

కాత్యాయినీ దేవి అలంకారంలో అమ్మవారు

వెల్దుర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

స్థానిక అమ్మవారిశాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆదివారం కాత్యాయినీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవ రాత్రుల్లో భాగంగా అమ్మవారికి మాడిశెట్టి లక్ష్మీదేవమ్మ కుమారుడు రాఘవేంద్ర, కళ్లమడి సురేంద్ర(చెరుకులపాడు), సన్నితి జ్ఞానేశ్వరయ్య, కుమారులు అర్చన సేవాభక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సముద్రాల నరేంద్ర, షరాఫ్ కుమారస్వామి (కర్నూలు), సన్నితి జ్ఞానేశ్వరయ్య, కుమారులు విందు దాతలుగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,ఆర్యవైశ్యసంఘం జిల్లా నాయకులు తిరివీధి రమేష్(టివిఎస్), డాక్టర్.రాంప్రసాద్, ఆర్యవైశ్యసంఘం జనరల్ సెక్రటరీ ఓంగోలు సాయిప్రసాద్, కార్యవర్గసభ్యులు ఏ.క్రిష్ణకిరణ్, ఏ.కళ్యాణ్, వేములశేషు, ఓ.శ్రీధర్, సంపత్, సి.కార్తీక్,కొట్రాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించిన ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరుపాక్షి

ఆలూరు రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :

ఆలూరు పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు వైకాపా అధ్యక్షులు వై.వి.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలిచేందుకు వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ రూపొందించిన డిజిటల్‌బుక్‌ను ఆదివారం ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరుపాక్షి ఆవిష్కరించారు. అనంతరం ఎంఎల్ఏ విలేకరులతో మాట్లాడుతూ అన్యాయానికి గురైన వైకాపా కార్యకర్తలకు అండగా నిలిచేందుకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను రూపొందిం చారన్నారు. ఈ డిజిటల్ బుక్ రెండు విధాలుగా పనిచేస్తుందని ఒకటి డిజిటల్ బుక్ పోర్టల్‌లో ఫోటోలు ఆధారాలు అప్లోడ్ చేయవ చ్చునన్నారు. రెండవది ఐవిఆర్ఎస్ నెంబరు 040-49171718 ద్వారా కార్యకర్తలు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఇందులో భాగంగా హాజరైన ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు వారి మండలాల్లో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టరును అందరు కలిసి విడుదల చేయాలన్నారు. సినీనటుడు, ఎంఎల్ఏ బాలకృష్ణ వైకాపా అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండు చేశారు. వైకాపా మండల కన్వీనర్, జెడ్‌పిటిసి, ఎంపిపి, సర్పంచ్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గసభ్యులు, వైఎస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, కో కన్వీనర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు. అలాగే ఆలూరు మండల కన్వీనర్ మల్లికార్జున, కోకోనట్ వీరేష్, అరికెలవెంకటేష్, దేవనకొండ జెడ్‌పిటిసి కిట్టు, కొట్టాలరాజు, ఎస్‌కె.గిఇరి, పాల్గొన్నారు.

నేడు గ్రీవెన్సులో పిర్యాదుల స్వీకరణ

నంద్యాల,సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి :

ఈ నెల 29న అంటే నేడు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు డివిజన్ నియోజక వర్గం మండల కేంద్రాల్లో కూడా ప్రజాసమస్యల పరిస్కార వేదిక నిర్వహించడము జరుగుతుందని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అదివారము ఒక ప్రకటలో తెలిపారు. ప్రజలు తమ అర్జిలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా అన్లైన్ ద్వారా కూడా పంపవచ్చుని చెప్పారు. అర్జి స్థితిగుతులను తెలుసు కోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్‌ఫ్రీ నెంబరు 1100 ద్వారా తెలుసుకోవచ్చుయని చెప్పారు. అర్జిదారులు మొదట తమమండలం,డివిజన్ లేదా మున్సుపల్ కార్యాలయాల్లోనే అదికారులకు తమ పిర్యాదు ఇవ్వాలని చెప్పారు. అక్కడ పరిస్కారము కాని సమస్యలను మాత్రమే జిల్లా కేంద్రములోని వేదికకు రావలసిందిగా కలెక్టరు చెప్పారు. అదే విదముగా జిల్లా కేంద్రములో ఉదయం 9.30 గంటలకు జరిగే కార్యక్రమానికి జిల్లా స్థాయి అదికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని అమె అదేశించారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత

– ప్రతి కార్యకర్తను కాపాడుకునేందుకు డిజిటల్ బుక్ – సమన్వయకర్త డా.దారా సుధీర్

నందికొట్కూరు,సెప్టెంబరు 28,ప్రభాతవార్త: ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారని, ప్రతి కార్యకర్తను కాపాడుకునేందుకు పార్టీ అధిష్టానం సిద్ధంగా ఉందని వైయస్సార్సీపి నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్.దారాసుధీర్ అన్నారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో వైసిపి డిజిటల్ బుక్ యాప్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 17 నెలలు అయిందని దాదాపు రూ.2 లక్షల కోట్లు అప్పు తెచ్చిందని ఆవి ఏమయ్యాయో తెలపాలని, రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధికాని, సంక్షేమ పథకాలు అమలు కాలేదని కేవలం వైకాపా నాయకులను కార్యకర్తలను వేధిస్తూ అక్రమ కేసులు పెట్టడం తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడంలేదన్నారు. పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహాన్‌రెడ్డి వైకాపా నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచేందుకు డిజిటబుల్ యాప్‌ను ఏర్పాటు చేశారని, కార్యకర్తలను కూటమి నాయకులు కాని అధికారులు కాని వేధిస్తే వెంటనే డిజిటబుల్ యాప్‌లో మీ పేరు అడ్రస్సు మొత్తం పొందవు పరచాలని అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి సంగతి తేల్చుతామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయని, రైతులకు గిట్టుబాటు ధర లేదని, విచ్చల విడిగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని రైతుల గురించి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, వచ్చేది వైకాపా ప్రభుత్వమేనని, అన్ని విధాల ఆదుకుంటామని ఎవరు అధైర్య పడవద్దన్నారు. రెడ్‌బుక్ పేరుతో వైకాపా కార్యకర్తలను వేదిస్తే డిజిటబుల్ బుక్ యాప్ ద్వారా ధీటుగా ఎదుర్కోంటామని, త్వరలో నియోజకవర్గంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి పర్యటిస్తారని, అన్ని మండలాలలో కార్యకర్తలకు డిజిటబుల్ యాప్ గురించి అవగామాన కల్పించి ధైర్యం నింపాలని వచ్చే మన ప్రభత్వమేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసిలు యుగంధర్‌రెడ్డి, సోముల సుధాకర్‌రెడ్డి, నాయకులు మన్సూర్ అహ్మద్,నాగిరెడ్డి, నాగరాజు, అశశోక్‌రెడ్డి, ఉపేంద్రరెడ్డి, చింతా విజ్జి, తులసిరెడ్డి, నాగార్జున, కోకిల రమణారెడ్డి, జబ్బార్,సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీచౌడేశ్వరీదేవి ఆలయంలో ధారా ప్రత్యేక పూజలు: దసర శరన్నవ రాత్రులమహోత్సవంలో భాగంగా పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారిని వైకాపా సమన్వయకర్త డా.ధారా సుధీర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు, కమిటీ నిర్వాహాకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

రామళ్లకోటలో వర్షాలకు కూలిన మట్టిమిద్దె

వెల్దుర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని రామళ్లకోట గ్రామ దాసరపేటలో ఇటీవల కురిసిన వర్షాలకు ఒక మట్టిమిద్దె గోడ కూలి పడిపోయింది.వివరాలలోకి వెళితే మాసుంవలికి చెందిన ఆ ఇల్లు శనివారం ఒక్కసారిగా గోడకూలి పడిపోయింది.అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.అయితే ఆస్తినష్టం జరిగిపోయింది.అతనికి పక్కాగృహం మంజూరైతే కట్టించుకుంటానని బాధితుడు తెలిపారు.అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని ఆయన కోరారు.

కుక్కలకు తప్పనిసరి రేబిష్ టీకాలు వేయించుకోవాలి

– డా. మారుతి సాకారం

బనగానపల్లె, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః బనగానపల్లె పట్టణంలోని పశువైద్యశాలలో ప్రపంచ రేబిష్ దినోత్సవం సందర్భంగా కుక్కలకు ఉచితంగా రేబిష్ టీకాలు వేయడం జరిగింది. ఈసందర్భంగా సహాయ సంచాలకులు డా.మారుతి సకారం మాట్లాడుతూ కుక్కల యజమానులు అందరు తప్పనిసరిగా తమ కుక్కలకు రేబిష్ టీకాలు వేయించుకొని వాటి ఆరోగ్యంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడ సంరక్షించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎం. రాంకుమార్‌రెడ్డి, డా. బ్రహ్మనందరెడ్డి, డా.బి శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

నందికొట్కూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :

స్తానిక వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఆరవేటి సుబ్రమణ్యం, అధ్యక్షులుగా భీమిశెట్టి జయరామకృష్ణ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా బచ్చు శ్రీనువాసులు, కోశాధికారిగా వీరబొమ్మ శ్రీనువాసులు, సభ్యులు ఎన్నిక అయ్యారు.అలాగే యువజన సంఘం అధ్యక్షులుగా బైసాని శ్రీనువాసులు, ప్రధాన కార్యదర్శిగా దొంతు నిహాంత్, కోశాధికారిగా కోవురు పద్మకుమార్, కమిటీ సభ్యులు ఎన్నిక అయ్యారు. అనంతరం ప్రమాణ సీకారం మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపి ఇండిస్ట్రీయల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టరు భీమిశెట్టి మనోజ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతు నూతనంగా ఎన్నిక అయిన కమిటీ ఆర్యవైశ్య అభివృద్ధి కార్యక్రమాలకు నపావంతు సహకారం అంధిస్తానని ఆయన తెలిపారు. కార్యవర్గంచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా మండలి, వాసవి సేవాదళ్, ఆవోపా, మిత్ర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణి చేసిన టిడిపి నాయకులు

తుగ్గలి,సెప్టెంబరు 28,ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొందిమాడుగుల గ్రామంలో నియోజకవర్గం ఎమ్మేల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ యండ చౌడప్ప, సలీంద్ర ప్రతాప్‌యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని రేషన్ డీలర్ గౌరన్న ప్రజలకు కార్డులను 575 పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాటాల్డఉతు రాష్ట్రంలోని ప్రజలకు రేషన్ తీసుకునే తరుణంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు నిత్యావసర సరుకులను తీసుకునేందుకు స్మార్ట్ కార్డులు అందజేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపితో సంక్షేమ అభివృద్ధి నినాదం

– జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

బనగానపల్లె, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః దేశ అభివృద్ధి సంక్షేమం నినాదంతో భారతీయ జనతాపార్టీ ముందుకెళ్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు తెలిపారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలో నూతనంగా భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ కార్యాలయం మండల అధ్యక్షులు యాదరి, హరికృష్ణ గౌడ్, సేవా పక్వాడ ఇంచార్జీ బచ్చు శరత్ చంద్రకుమార్‌ల ఆద్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు కృషిచేయాలని గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురవేయాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా ముందుకు వెళ్లి నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా స్థానిక ఎంపీడిఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా అధ్యక్షులు పాల్గొని ఇక్కడ మోఢీ జన్మదిన వేడుకలు సందర్భంగా చేస్తున్న సేవా కార్యక్రమంలో బాగంగా బిజెపి అధ్యర్యంలో చేస్తున అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛత కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంగా వారు మాట్లాడుతూ గుజ్జం జాషువ చేసిన అనేక కవిత్వాలను వారి సేవలను గుర్తుచేసుకొని గొప్ప గొప్ప నాయకులను అదరించడం బిజెపికే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు మేడా మురళీధర్, రాష్ట్ర లింగన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు బండి కిరణ్, అధ్యక్షులు కౌట్టి చంద్ర, ఉపాధ్యక్షులు రమణ ఉపేంద్రారెడ్డి, చాందిని, నిమ్మకాయ సుధాకర్, కార్యదర్శులు ఎస్సీ మోర్చా నాయకులు తప్పెట ప్రసాద్, బాలముని, మండల అధ్యక్షులు రవికుమార్, రామసుబ్బయ్య, గుర్రాలు, చిన్నయ్య, మనోహర్, కంబయ్యయాదవ్, బాల వెంకటేశ్వర్లు, కర్ర సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, మదన గోపాల్, మేడం సతీష్‌కుమార్, ఏకలింగం రామసుబ్బయ్య, శ్రీరాములు, బివిరెడ్డి, నాగమల్లారెడ్డి, శంకరయ్య,సుధాకర్, వెంకటరాముడు, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ శనగా విత్తనాలు పంపిణి చేయాలి

ఆస్పరి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : రబీ సీజన్ ప్రారంభమైన రైతులకు పప్పు శనగా విత్తనాలు పంపిణి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు విమర్శించారు. ఆదివారం మడల కేంద్రమైన ఆస్పరిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతు సకాలంలో వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు వేసుకునేందుకు సిద్ధమయ్యారని అయితే ప్రభుత్వం శనగలు పంపిణి చేసే విషయంలో ఊసే లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పంధించి వెంటనే సబ్సిడితో విత్తనాలు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

నందికొట్కూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : భారతీయ విప్లవకారుడు, స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన భగత్‌సింగ్ ఆశయసాధన కోసం కృషి చేద్దామని సిపిఐ నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక కార్యాలయంలో భగత్‌సింగ్ 118వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘురాంమూర్తి, పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు మాట్లాడుతు పంజాబ్‌లోని బంగా గ్రామంలో 27 సెప్టెంబరు 1907న భగత్‌సింగ్ జన్మించాడని, భారత స్వాతంత్రోద్యంలో క్రీయాశీలకపాత్ర పోషించాడని, మతోన్మాద శక్తులను తరిమికొట్టేందుకు యువత ఐక్యంగా ఉద్యమించాలని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకటరమణ, మధు, వంశీ, అన్వర్‌భాష, కరుణాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాయానికి గురైన వైకాపా కార్యకర్తలకై డిజిటల్ బుక్

–పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

రాష్ట్రంలో అన్యాయానికి గురైన వైఎస్ఆర్‌సీపి కార్యకర్తల కోసం డిజిటల్ బుక్‌లో నమోదు చేస్తామని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.కర్నూలు నగరంలోని తన స్వగృహంలో ఆదివారం ఆమె డిజిటల్ బుక్ స్కాన్లను వైకాపా నాయకులు,కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో ఎక్కడ,ఎవరికి ఏ అన్యాయం జరిగిన ఈ డిజిటల్ బుక్ నమోదు చేస్తామన్నారు. ఈ డిజిటల్ బుక్ రెండు రకాలుగా పనిచేస్తుందన్నారు.ఒకటి డిజిటల్ బుక్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు.అందుకోసం వెబ్‌సైట్‌ల్లోకి ఎంటరై మీ ఫోన్ నెంబర్ టైప్ చేయగానే ఓటీపీ వస్తుందన్నారు.దానిని ఎంటర్ చేయగానే లెకేషన్,కెమెరా పర్మిషన్ అడుగుతుందన్నారు.పర్మిషన్ ఇవ్వగానే,మీకు జరిగిన అన్యాయాన్ని అడుగుతుంది.ఆధారాలకు సంబంధించి డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేసేందుకు సౌలభ్యం ఉంటుందన్నారు.మీరు ఎంటర్ చేసిన డేటా ఆ డిజిటల్ బుక్‌లో స్టోర్ అవుతుందన్నారు.రెండోది ఐవీఆర్ఎస్ విధానం ఫోన్ నెంబర్ 040-49171718 ద్వార కూడా అన్యాయానికి గురైన వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఈ నెంబర్ ఫోన్ చేసి డిజిటల్ బుక్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి,పత్తికొండ ఎంపిపి నారాయణదాసు,వెల్దుర్తి జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఎస్సీ సెల్ జిల్లా కమిటీ మెంబర్లు కన్నయ్య,చంద్రశేఖర్,బుడుసు రంగన్న,విష్ణువర్ధన్,దశరథ,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురంలో నీటమునిగిన వేరుశనగపంట

వెల్దుర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు చిన్నకొండయ్య కుమారుడు గొల్ల తిరుపాలు పొలంలో వేరుశనగ పంట శనివారం నీట మునిగింది.ఇదే గ్రామంలో చాలా మంది రైతులు వేరుశనగ పంటను సాగుచేస్తున్నారు.చేతికందుతుందన్న వేరుశనగ పంట నీట మునగడంతో ఆ గ్రామ బాధిత రైతులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు.పంటసాగుకై చేసిన అప్పులు పంట దిగుబడితో తీరుస్తామనుకున్న తమకు నిరాశే దక్కిందన్నారు.బాధిత రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.వారికి పంట నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరారు.

అలరించిన కూచిపూడి నాట్య ప్రదర్శన

గడివేముల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ;

మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారంనాడు గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉదయగిరి శివయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తాల ఆధ్వర్యంలో నంద్యాల నుంచి వచ్చిన మానస కూచిపూడి ట్రూప్ చిన్నారులతో కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహిరచారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు భక్తి పాటలకు కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు భక్తి పాటలకు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి భక్తులను, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉదయగిరి శివయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదనగుప్తాలు మాట్లాడుతూ చిన్నారులు నృత్య ప్రదర్శనలు బాగా చేశారని, మున్ముందు ఇంకా ఇలాంటి కార్యక్రమాల్లో అత్యుత్తమంగా ప్రదర్శించాలని కోరారు. అలాగే ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ నృత్య ప్రదర్శన చాలా బాగా చేశశరని వారిని అభినందించారు. అనంతరం బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకదారులను ఆదుకోవాలి

ఆస్పరి,సెప్టెంబరు 28, ప్రభాతవార్త : విపత్తు కారణం వలన మృతి చెందిన ప్రతి ఒక్క గొర్రెకు రూ.20 వేలు నష్టపరిమారం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్వి గిడ్డయ్య డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ఆదివారం వలగొండ,పుటుకలమర్రి,ఆస్పరి,కైరుప్పల,బిల్లేకల్లు,కల్లపరి,చెన్నంపల్లి, తదితర గ్రామాలలో వర్షం ఈదురుగాలులకు తట్టుకోలేక సెప్టెంబరు 26వ తేదీన 600 గొర్రెలు పైగా మృతి చెందాయని ఇది ఎతో భాధకరమని, వాటి మీదనే ఆధారపడి జీవనం చేస్తున్నారని కావున ప్రభుత్వం వెంటనే రూ.20 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు. ఆదివారం ఆయన మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు,

జీఎస్టీ2.0పేదమధ్య తరగతి వర్గాలకు వరం

తుగ్గలి,సెప్టెంబరు 28, ప్రభాతవార్త : ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ రూపంలో సూపర్‌గిఫ్ట్ ఇచ్చిందని జీఎస్టీ 2.0 పేద మధ్య తరగతి వర్గాలకు వరం అని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ముక్కెళ్ళ గ్రామంలో సూపర్‌జిఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం నిర్వహించారు,. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలోని అన్నిరకాల వస్తు సేవలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ప్రయోజనాలు కలిగించే విధంగా జీఎస్టీ పై నిర్ణయం తీసుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నియమాలను షాపుల యజమానులు తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, మాజీ సర్నపంచ్ అరవ మునియప్ప, రామచంద్రుడు, బండపపల్లి రాముడు, కూసినేని మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్లలో రౌడీషిటర్లకు కౌన్సిలింగ్

కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వున్న రౌడీషిటర్లకు ఆదివారం సిఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో రౌడీషిటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుని గ్రామాల్లో ఎలాంటి గొడవలు, కక్షలు, కార్పాణ్యాలు లేకుండా గ్రామాల్లో ప్రజలు ప్రశాంత జీవనం గడపాలన్నదే మా ధ్యేయం అన్నారు.

భగత్‌సింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ ప్రారంభం

ఆదోనిలీగల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త; భారతదేశనికి స్ఫూర్తిదాయకుడు, విప్లవీరుడు భగత్‌సింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదోనిలో ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (జనరల్) ప్రాంగణంలో ఉచిత అంబులెన్స్‌ను ఫౌండేషన్ కన్వీనర్ తాహెర్‌వలి తమ తల్లిదండ్రులు ఫాతిమా, ఇస్మాయిల్ చేతులమీదుగా వాడా కన్వీనర్ ఆదినారాయణరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. పాండవగల్‌కు చెందిన తాహెర్వలి తమ సంస్థ ఆధ్వర్యంలో ఈ అంబులెన్స్‌ను పేద ప్రజల కోసం ప్రారంభించడం హర్షణీయమన్నారు. ఆదోని, కర్నూలు, రాయచూరు, బళ్లారి ప్రాంతాలకు ఈ ఉచిత అంబులెన్స్ సేవలు ఉపయోగపడతాయన్నారు. రోగులు కేవలం పెట్రోల్, డ్రైవర్ బత్తా మాత్రమే భరించాల్సి ఉంటుందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్ పేరున ఈ ఉచిత అంబులెన్స్ సేవను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఫౌండేషన్ కన్వీనర్ తాఎహర్‌లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పులిరాజు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రైతు పొలంలో మోటార్ చోరీ...

– వైర్‌లు కత్తిరించిన దుండగులు – రాగి వైర్‌తో ఉడాయించిన దొంగలు

– రైతుకు రూ.లక్ష ఆస్తినష్టం

మంత్రాలయం, సెప్టెంబరు28, ప్రభాతవార్త; నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో శనివారం దొంగలు పడ్డారు. ఓ రైతు పొలంలో ఉన్న విద్యుత్ మోటార్‌ను పగలగొట్టి ధ్వంసం చేశారు. ఈ సంఘటనతో రైతుకు సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లింది. వివరాల మేరకు గ్రామానికి చెందిన వంకాయల వెంకటేష్ అనే రైతు తన పొలంతో పాటు మరికొంత పొలాన్ని కౌలుకు తీసుకుని పత్తి, మిరప పంటలు సాగు చేశాడు. అయితే రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో ప్రవేశించి విద్యుత్ మోటార్‌ను ధ్వంసం చేశారు. మోటార్‌కు ఉన్న వైర్‌లను కత్తిరించారు. మోటార్‌లో కాపర్ వైరును ఎత్తుకెళ్లారు. ఈ కాపర్ వైరు సుమారు 40 కేజీలు ఉన్నట్లు రైతు తెలిపారు. వైర్ విలువ రూ.లక్ష ఉంటుందన్నారు. ఉదయం సమయంలో పొలానికి వెళ్లి చూడగా అప్పటికే దుండగులు చోరీ చేసినట్లు గుర్తించారు. రైతు మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతుకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు.



ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

పత్తికొండ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త : స్తానిక బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కరణం నరేష్, బిజెపి స్టేట్ కౌన్సిలింగ్ మెంబరు పూనా మల్లికార్జున మాట్లాడుతు సమానత్వం,సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారు. ఆయన ఆలోచనలు నేటి తరాలకు మార్గదర్శకాలు అన్నారు. జాషువా స్ఫూర్తిదాయకమైన రచనల గురించి ప్రస్తావించి ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఇలాంటి మహానుభావుల జయంతులను ఎల్లప్పుడు గుర్తించు కోవాలని వారు పిలుపు నిచ్చారు. మాజీ కౌన్సిలింగ్ మెంబరు దండి మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి వీరేష్, రామకృష్ణరాజు, ఈరన్న పాల్గొన్నారు.

అమ్మవారిశాలలో శ్రీశారదాదేవి అలంకారంలో అమ్మవారు

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వర అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీశారదాదేవి అలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారి ఉత్సవమూర్తిని శ్రీశారాదాదేవిగా సువర్ణ దివ్యభరణాలతో అలంకరించి ఆలయ అవరణలో ప్రత్యేక పూజలు ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం దేవిశెట్టి అధ్యక్షులు హరిష్‌బాబు, ఉపాధ్యక్షులు గుండా నాగప్రదీప్, శివచరణ్, కార్యదర్శి గోవిందరాజులు, సుబ్రమణ్యం, గుండా మణి, వెంకటేశ్వర్లు, చక్రపాణి, రామయ్య ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షులు గుండా రవికుమార్, మహిళా కార్యవర్గ అధ్యక్షులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు

మహానంది, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జి బిఎస్ భానుమతి పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకొని అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అధికారులు శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి జ్ఞాపికను అందజేయగా వేదపండితులు వేద ఆశీర్వచనాలుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

పెద్దవాగుపై వంతెన నిర్మించాలి

కొత్తపల్లె, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః శివపురం పెద్దవాగుపై వంతెన నిర్మించాలని కాంగ్రెస్ బీసీసెల్ అధ్యక్షులు మద్దిలేటి డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం శివపురం పెద్దవాగును పరిశీలించారు. చిన్నపాటి వర్షానికే పెద్దవాగు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు వంతెన నిర్మిస్తామన్న హామిని నిలబెట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు సికిందర్, అతావుల్లా, నూరుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో మెగా రక్తదానశిబిరం

కర్నూలు, సెప్టెంబరు28, ప్రభాతవార్త ప్రతినిధి : విప్లవవీరుడు సర్దార్ భగవత్ 118వ జయంతి సందర్భంగా అఖిలభారత యువజనసమాఖ్య ఆధ్వర్యంలో కర్నూలు కిమ్స్ హాస్పిట్ వారి సహకారంతో మెగా రక్తదానశిబిరాన్ని స్థానిక సిఆర్‌సి భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐవైఎఫ్ కర్నూలు నగర కార్యదర్శి బీసన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా కర్నూలు కిమ్స్ హాస్పిటల్ సిఇఓ డా.సునీల్‌కుమార్, రవీంద్రవిద్యాసంస్థల అధినేత పుల్లయ్య, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.మునెన్న, నగర కార్యదర్శి రామక్రిష్ణారెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భగా కిమ్స్ హాస్పిటల్ సిఇఓ డా.సునీల్‌కుమార్, రవీంద్రవిద్యాసస్థల అధినేత పుల్లయ్యలు మాట్లాడుతూ నేడు సమాజంలో కెరీరిజం పెరిపోతున్న తరుణంలో సర్దార్ భగత్‌సింగ్ ఆశయసాధనలో అసమానతలు లేని సమాజం కోసం ఎఐవైఎఫ్ ఉద్యమించడమే



కాకుండ నిత్యం నిరుద్యోగసమ్యలపై పోరాటాలు కొనసాగిస్తూ అత్యవసర సమయాల్లో రక్తం లేకుండ ఎవరు ప్రాణాలు కోల్పోకూడదు అనే ధృడసంకల్పంతో రక్తదానశిబిరం ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఎఐవైఎఫ్ పిలుపు అందుకుని యువకులు ముందుకు వచ్చి స్వచ్ఛంధంగా రక్తదానం చేయడం సమాజం పట్ల యువతకు ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని వారు కొనియాగరు. మునెప్పరామక్రిష్ణారెడ్డి 23 సంవత్సరాల వయసులోనే భారతదేశ విముక్తికోసం ఉరితాడు వర్ణమాలగా స్వీకరించి ప్రాణాలు అర్పించిన సర్దార్‌భగవత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజంలో పెరిగిపోతున్న అసమానతలకు వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించి కార్పొరేట్‌సంస్థల దోపిడీ నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నేడు స్వాతంత్ర్య ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర ఉద్యమ నాయకులను అవమానపరిచేవిధంగా వ్యవహరించడమే కాకుండ ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పుతుందని దీనికి వ్యతిరేకంగా సర్దార్‌భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో ఎఐవైఎఫ్ సమరశీలపోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. కిమ్స్ హాస్పిటల్ మేనేజర్ ఆనంద్, కర్నూలు సర్వజనవైద్యశాల బ్లడ్ కౌన్సిలర్ కిరణ్, మెడికల్ ఆఫీసర్లు, సిపిఐ నగర సహాయకార్యదర్శులు సి.మహేష్, డి.శ్రీనివాస రావు, ఎఐవైఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి రాజీవ్, జిల్లా సమితి అధ్యక్షులు పెద్దయ్య, అంజిత్‌రాజు, నగర అధ్యక్షులు నాగరాజు, నగరనాయకులు కృష్ణ, చంటి,శ్రీకాంత్, రాజశేఖర్, శివాజి, కళాఖర్, అఖిల్,వీరయ్య, రాజ్‌కుమర్,రసూల్,ప్రభాకర్, హుసేన్‌బాస, గౌస్, రవి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా సహాయకార్యదర్శి శరత్‌కుమార్, ఎపి మహిళాసమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి, నగరనాయకురాలు ధనలక్ష్మి, పావని, ఎఐటియుసి నగర అధ్యక్షులు వెంకటేశు, నగర నాయకులు రామాంజి, కృష్ణారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, దప్పు మాణిక్యం, సిపిఐ నగర నాయకులు గౌడ్,ప్రసాద్, అశోక్, పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో అంచలంచలుగా అభివృద్ధి

: డేగలహాల్లో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ

చిప్పగిరి, సెప్టెంబర్, 28, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అంచలంచలుగా జరుగుతుందని డేగలహాల్ సర్పంచ్ నీలకంఠ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని డేగలహాల్ గ్రామంలో రెవెన్యూ కార్యదర్శి అంజి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నీలకంఠ అధ్యక్షతన గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం సరఫరా చేసే స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీలకంఠ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని దీనికి నిదర్శనం గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాడని కొనియాడారు. ఆలూరు నియోజకవర్గం లో నూతన ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సులభకరంగా సేవలు అందించడంలో భాగంగా రేషన్ స్మార్ట్ కార్డులను ప్రభుత్వం సప్లై చేసి అందిస్తుందన్నారు. ప్రతి ఒక్క కార్డురేషన్ దారుణికి ఈ కార్డు అందుతుందన్నారు. మునుముందుకు సులభకరంగా రెవెన్యూ సేవలో భాగంగా ఈ కార్డు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ డేగలహాల్లో ప్రజలకు రేషన్ స్మార్ట్ కాృష్ణారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, దప్పు మాణిక్యం, సిపిఐ నగర నాయకులు గౌడ్,ప్రసాద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గుర్రాలు తగిలి ఇద్దరికి గాయాలు

మహానంది, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః

వాహనదారులపై దూసుకెళ్లిన గుర్రాలతో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన మహానంది మండలంలో చోటుచేసుకుంది. బుక్కాపురం గ్రామానికి చెందిన ప్రహ్లాదుడు, తమడపల్లె గ్రామానికి చెందిన మహేష్‌లు ఏజేన్సీ వర్కర్లుగా మహానంది పుణ్యక్షేత్రంలో విధులు నిర్వహిస్తున్నారు. విధులు ముగించుకొని మోటార్ సైకిల్‌పై వస్తున్న మహేష్‌ను పెద్ద నంది వద్ద గల గుర్రం అడ్డగా వచ్చి తగలడంతో గాయాలకు గురయ్యారు. అదేవిధంగా తెలుగుగంగ ప్రధానకాల్వ సమీపంలో మోటార్ సైకిల్‌పై వస్తున్న ప్రహ్లాదుడిని గుర్రం తగలడంతో తలకు తీవ్రంగా గాయపడ్డారు. దేవస్థానం సిబ్బంది గుర్తించి చికిత్స నిమిత్తం నంద్యాల్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అడవిలో లభించే వెదురు, పట్టుడు కర్రలు తదితరవాటిని తరలించేందుకు గుర్రాలను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పని అయిపోయిన తరువాత గుర్రాలను విచ్చలవిడిగా వదిలివేయడంతో రోడ్లపై వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో గుర్రం తగలడంతో గోపవరం గ్రామానికి చెందిన ఒకరు అక్కడికక్కడే మృతిచెందిన విషయం తెలిసింది.

గుర్రంజాషువా జయంతి వేడుకలు

– బనగానపల్లెలో 250మందితో ర్యాలీ

నంద్యాల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి :

దేశ ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భగా నంద్యాల జిల్లా బనగానపల్లెలో గుర్రంజాషువా జయంతి వేడుకలు ఘనంగ నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు నేతృత్వంలో 250మంది పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులతో కలిసి పెద్ద ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ గ్రామం వాస్తవ సాంస్కృతిక పర్యావరణంలో హర్షధ్వనులతో, జాషువా కవిత్వాన్ని, దాని సామాజిక సందేశాలను గుర్తు చేస్తూ స్లోగన్లతో సాగింది. కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అభిరుచి మధు గుర్రంజాషువా విశేషాలను, ఆయన కవిత్వంలో వ్యక్తమైన సామాజిక సాంస్కృతిక సందేశాలను వివరించారు. జాషువా కవితలు ప్రజల జీవితం, సాధారణ అనుభవాలను ప్రతిబింబిస్తూ సమాజానికి స్ఫూర్తినిచ్చే శక్తివంతమైన కవిత్వం అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కవులను ప్రత్యేకంగా ఆహ్వానించి వారిని సత్కరించారు. వారి రచనలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న భోజనవసతి కూడ కల్పించబింది. ఈ కార్యక్రమంలో శివవృష్ణయాదవ్, మేడమురళి, హరికృష్ణ, యాదగిరి, కాశెట్టిచంద్ర,ఉపేంద్రరెడ్డి, రవికుమార్, నిమ్మకాలయసుధాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈవేడుకలో అభిరుచి మదు నాయకత్వం ప్రత్యేకంగా హైలెట్ అయిది. ఆయన జాషువా జయంతిని ఘనంగా నిర్వహించడం, కవిత్వాన్ని ప్రోత్సహించడం సమాజానికి కావలసిన సాంస్కృతిక సాహిత్య విలువలను ప్రోత్సహించడం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు.గుర్రం జాషువా కవిత్వం, ఆత్మీయత సామాజిక అవగాహనలను బనగానపల్లె ప్రజల్లో మరింత ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రదాన ఉద్దేశంగా నిలిచింది.

120లీటర్ల బెల్లపుఊట ధ్వంసం

ఆలూరు రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :

ఆలూరు మండలంలోని కందిగూడెం సమీపంలోని కొండగుట్టలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎం.సుధీర్‌బాబు సూచనతో ఆలూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లలితాదేవి సిబ్బందితో దాడి జరిపి 120 లీటర్లను బెల్లపుఊటను ధ్వంసం చేశారు. ఈ మేరకు ఒకరిపై కేసు నమోదు చేశారు.సారాకు సంబంధించిన సమాచారాన్ని అందజేస్తే వారి పేరును గోప్యంగా ఉంచి దాడులు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్ బి.లలితాదేవి, ఎస్ఐ షరీఫ్, సిబ్బంది సోము, మాళవ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రిచ్ ధాగా ఫ్యాషన్ షో రూమ్ ప్రారంభం

కర్నూల్ హాస్పిటల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

కర్నూల్ నగరంలో బిర్లా కాంపౌండ్ రిచ్ దాగా ఫ్యాషన్ షో రూమ్ సంస్థను స్థానిక ఇన్చార్జి లక్ష్మి శనివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన మెయిన్స్ వేర్, కిడ్స్ వేర్, ఉమెన్స్ వేర్ దుస్తులు సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆమె తెలిపారు .ప్రారంభం రోజు 50 శాతం డిస్కౌంట్తో ప్రత్యేక ఆఫర్ కింద దుస్తుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . ఈ సంస్థ మార్కెట్ అనుగుణంగా అందరూ మించే డిజైన్లతో దుస్తులు పంపిణీ చేస్తామని లక్ష్మి తెలిపారు.

అన్నప్రసాదా వితరణకు విరాళం

మహానంది, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః

మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి రూ.51,001లు విరాళం వచ్చినట్లు దేవస్థాన సూపరింటెండెంట్ నీలకంటేశ్వర్‌రాజు ఆదివారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఆజయ్‌కుమార్ భక్తితో నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేయడం జరిగిందన్నారు. భక్తిడికి దేవస్థాన వేదపండితుల ఆశీర్వచనం మధ్య స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేసినట్లు తెలిపారు. అన్నదాన ఇంచార్జీ రామ, శివ తదితరులున్నారు.

మాజీ ఎంఎల్ఏ పరామర్శ

చాగలమర్రి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :

మండలంలోని చక్రవర్తులపల్లె గ్రామానికి చెందిన వైకాపానాయకులు నాగేశ్వరరావు శరీరంపై వేడినూనె పడటంతో తీవ్రంగాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకుని నాగేశ్వరరావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు, వైకాపా రాష్ట్ర మైనార్టీ సెల్‌కార్యదర్శి బాబులాల్, మండల కన్వీనర్ కమార్‌రెడ్డి, వైకాపా నాయకులు గణేష్‌రెడ్డి, శేషు, రమేష్, దస్తగిరి, రెహమాన్,సుబ్బరాయుడు,సర్పంచ్ గోవిందయ్య, రామిశెట్టిశ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాలకు విశ్వహిందూ పరిషత్ సహకారం అందిస్తాం

– విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి

కోడుమూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ః కోడుమూరు పట్టణంలో మహాయజ్ఞంలా తలపెట్టిన కలియుగ దేవ దేవ దేవుడు శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాలకు విశ్వహిందూ పరిషత్ సహాయ సహకారాలు అందిస్తామని ధక్షణ భారత దేశ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి హామిచ్చారు. ఆదివారం ఆయన ఇక్కడ జరుగుతున్న ఆలయ నిర్మాణాలను సందర్శించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి,కమిటి సభ్యులు పెనుమాడ రాజశేఖర్,ఎద్దుల సూర్యారెడ్డి,ఎద్దుల సత్యారెడ్డి,దామోదర్,తిమ్మారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నందిరెడ్డి సాయిరెడ్డికి ఆలయ నిర్మాణాలను ఆలయ కమిటి నిర్మాణాలను చూపించారు. అనంతరం ఆయన ఇక్కడికి వచ్చిన పాత్రికేయ బృందంతో మాట్లాడారు. నాటి చరిత్ర చాటే విధంగా ఆలయ నిర్మాణాల మాదిరిగా నేటి తరంలో కూడా అప్పటి కీర్తిని ఇనుమడింపజేసే విధంగా తలపెట్టిన నిర్మాణాలను చూసి అభినందించారు. ఆనాటి రాజుల పరిపాలనల్లో దేవాలయ నిర్మాణాలు ఎంతో దృడ సంకల్పంతో ఆలయ నిర్మాణాలు నిర్మించారని, ఆ నాటి కాలాన్ని తలపించే విధంగా శాస్వత ఆలయ నిర్మాణాలను ఆనాటి శిల్ప కళను చాటే విధంగా నిర్మాణాలు నిర్మిస్తున్నడం గర్వించతగ్గ విషయమన్నారు. ఈ సంకల్పం ఎంతో గొప్పదని,ప్రజలు,దాతల సహాయ సహకారాలతో సాగుతున్న నిర్మాణాలు దేవుని ఆశీస్సులతో నిర్విరామంగా సాగుతాయన్నారు. ఇది వరకే తాను ఒక సారి ఇక్కడికి వచ్చి నిర్మాణాలను పరిశీలించానని రెండవ సారి కూడా తానిక్కడికి రావడం తనకు ఎంతో అదృష్టంగా ఉందన్నారు. ఇది వరకు అనుకన్నట్లుగా ఈ నిర్మాణాలు పూర్తి దశకు చేరాలంటే పది కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అనుకుంటే ఇక్కడ జరిగే నిర్మాణాలను చూస్తే మరో పది కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే పరిస్థితులున్నాయన్నారు. ఈయన వెంట బజరంగదళ్ రాష్ట్ర కన్వీనర్ తూముకుంట ప్రతాపరెడ్డి,ఉమ్మడి కర్నూలు జిల్లా భజరంగదళ్ కన్వీనర్ రాజేష్,విజ్ఞాన పీఠం రాష్ట్ర సలహాదారు గురుమూర్తి,కోడుమూరు వినాయక నిమజ్జన కమిటి అధ్యక్షులు నర్రా నాగేశ్వరరావు,కోడుమూరు బిజెపి నాయకులు మహేష్ నాయుడు,సురేంద్ర,అశోక్,షణ్ముక ఆచారి,వేణు, గంగాధర్,ఆర్వేటి కిశోర్,వెంకటేశ్వరరెడ్డి, మధుసూదన్, రామక్రిష్ణలు ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

– ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణి

హాలహర్వి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: మండలంలోని మల్లికార్జునపల్లి గ్రామంలో గత వారం రోజుల నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. సర్పంచ్ బాలరాజు తాగునీటి సరఫరాపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణి మల్లికార్జునపల్లి గ్రామంలో పర్యటించారు. తాగునీటి సమస్యలపై ప్రజలతో సమీక్షించారు. ఏఈ వెంకటరమణి, సర్పంచ్ బాలరాజు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. చింతకుంట రిజర్వాయర్ నుంచి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– ప్రభుత్వాన్ని కోరిన టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చిరప్ప

దేవనకొండ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త; ఖరీఫ్ సీజన్‌లో అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ ఉచ్చిరప్ప కోరారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండలంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి, పత్తి, టమోటా, వేరుశనగ పంటలను పెద్ద ఎత్తున రైతులు సాగుచేసి వర్షాల ధాటికి నష్టపోయారన్నారు. అధికారుల వివరాల ప్రకారం 14 సెం.మీ. వర్షపాతం నమోదయ్యిందన్నారు. దీంతో పత్తి, మిర్చి, వేరుశనగ పంటలకు దిగుబడి రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేలు నష్టపరిహారం ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే పత్తి, మిర్చి, వేరుశనగ రైతులకు కూడా తగిన ఆర్థిక సాయం అందించాలని కోరారు. పంటలను సాగుచేసిన ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం త్వరలోనే సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభిస్తుందన్నారు. ఎవరూ మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతులు నేరుగా గిట్టుబాటు ధర పొందేలా చర్యలు తీసుకుంటందన్నారు. టీడీపీ నాయకులు రామారావునాయుడు, మల్లయ్య, మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, కాకర్ల శాంతకుమార్, రాజగోపాల్‌గౌడ్, నాగరాజుగౌడ్, వెంకటేష్, ఉమేష్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీగుఱ్ఱం జాషువా జయంతి వేడుకలు

కర్నూలు విద్య, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః

మన భారత విశ్వనరుడు నవయుగ కవి చక్రవర్తి కవి కోకిల పద్మభూషణ్ శ్రీగుఱ్ఱం జాషువ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్ లింగ బలిజ వేల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న, బిజెపి నాయకులు వేల్పుల గోపాల్‌లు మాట్లాడుతూ గూడూరు నగరంలో, కర్నూలు నగరంలో భారతీయ సమాజంలో అభ్యుదయ వైఖరులకు నీరాజనం పట్టి వార్తమాన సమాజంలోని విప్లవభావాలకు అలంబనగా నిలిచి నవయుగ కవి చక్రవర్తిగా కీర్తింపబడిన వారు శ్రీగుఱ్ఱం జాషువ ఉత్తమ కవితకు ప్రధానమైన లక్షణాలుగా పరిణించబడే సమకాలీనతను విశ్వజనీతను తన కవిత్వంలో చోటులేకుండా చూసుకున్నారు. సమకాలినత అంటే సమకాలిక జీవితాన్ని ప్రబింపజేయడం విశ్వజనీత అంటే కవిత్వం అన్ని కాలాల వారికి ఆత్మీయంగా ఉండడం శ్రీగుఱ్ఱం జాషువా హృదం చాల సున్నితమైందన్నారు. ఆయన వ్యక్తిగత జీవితంలో జరిగిన సంఘటనలు తనని ఎంతగా అవేదనకు గురిచేశాయో ఆయన వ్యక్తికరించిన విధానానికి ఈపద్యం రూపంలో తర్కాణం చేశారు. కోటి యాదవ్, వీరప్ప, మంజునాథ్, బెస్త ఈరన్న, విజయ్, ఒకటవ మండల అధ్యక్షులు మనోహరి, సతీష్, కాశీనాథ్ పాల్గొన్నారు.

మహాచండీ దేవిగా అమ్మవారి దర్శనం

కొత్తపల్లె, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః

దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం కొలనుభారతి క్షేత్రంలో అమ్మవారి శ్రీమహాచండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అమ్మవారు చారుఘోషిని జలాలతో జలాభిషేకం కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించారు. ఇలా మరోరెండు రోజుల పాటు అమ్మవారు ప్రత్యేక రూపాల్లో దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ పురోహితులు శ్రీనివాసశర్మ తెలిపారు.

భగత్ సింగ్ పోరాటాలు మరువలేనివి

– రిటైర్డ్ ఆర్మీ బి.రామాంజనేయులు, రిటైర్డ్ హెచ్ఎం ఉచ్చిరప్ప

– ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు

దేవనకొండ, సెప్టెంబరు28, ప్రభాతవార్త; విప్లవకారుడు, భరతమాత ముద్దుబిడ్డ భగత్‌సింగ్ పోరాటాలు మరువలేనివని రిటైర్డ్ ఆర్మీ బి.రామాంజనేయులు, రిటైర్డ్ హెచ్ఎం ఉచ్చిరప్ప పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రమైన దేవనకొండలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో దేవనకొండ గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడైన భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ దేశం కోసం చేసిన ఉద్యమం, పోరాటాలు మరువలేనివన్నారు. ప్రాణత్యాగం చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ భగత్‌సింగ్ అడుగుజాడల్లో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో అన్నిశాఖలకు సంబంధించిన ఉద్యోగస్తులు నభిరసూల్, జయరాం, నాగరాజు, నభి, అబ్దుల్‌సలీం, వెంకటేష్ పాల్గొన్నారు.

కోడుమూరులో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

కోడుమూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ః

కోడుమూరు పట్టణంలో స్వాతంత్ర్య విప్లవ యోధుడు భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ పార్టీ నాయకులు భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. భగత్ సింగ్ అమర్‌రహై అంటూ పెద్దు పెట్టున నినాదాలు చేశారు. ఈ వేడుకల సందర్భంగా ఎఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్‌లతో పాటు అక్షిత ట్రస్టు సహకారంతో రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంకు యువకులు,విద్యార్థులు విరివిగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు తలపెట్టిన ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం అయ్యింది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలనే కృతనిశ్చయంతో తాను రక్తదానం అందించడం కర్తవ్యంగా భావించుకుంటున్నానన్నారు. ఇప్పటి వరకు తాను 22 సార్లు రక్తం అవసరమయ్యే వారికి రక్తదానం చేశానని స్థానిక బుడగజంగా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సిరిగిరి మద్దిలేటి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజు,క్రిష్ణ, శేషుకుమార్,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పొంగిన వాగులు,వంకలు

చాగలమర్రి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :

భారీ వర్షాలకు కలుగొట్లపల్లె,బ్రాహ్మణపల్లె గ్రామాల ముంగిట ఉండే వక్కిలేరు వాగు రహదారిపై ఉధృతంగా ప్రవహిస్తోంది. గత రెండు రోజులుగా పైతట్టు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని కలుగొట్లపల్లె, బ్రాహ్మణపల్లె రహదారిపై గల వంతెనలపై వక్కిలేరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్థంభించి పోయాయి. వాగులు పొంగిన ఆయా గ్రామాల ప్రజలు వరద ఉధృతి తగ్గేవరకు వంతెనల వద్దకు రావద్దని తహశీల్దారు విజయకుమార్, ఎస్ఐ సురేష్‌లు సలను పరిశీలిస్తున్న విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు సాయిరెడ్డి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

ఆదోనిటౌన్, సెప్టెంబరు28, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని నిరుపేదలకు ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. లయన్ జితేంద్ర, లయన్ లలిత ఆధ్వర్యంలో వారి తల్లి శ్రీమంతి పార్వతమ్మ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు బియ్యం, క

డిజిటల్ బుక్‌ను గ్రామస్థాయి నుండి ప్రజలవద్దకు తీసుకెళ్లాలి

– మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ద్వారా అన్యాయాలను ఎదుర్కొంటున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా నిలబడుతున్న డిజిటల్ బుక్ గ్రామస్థాయి నుంచి ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో డిజిటల్ బుక్ కోసం క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తలకు అండగా ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్‌ను ప్రజలందరు వారి సమస్యలు తెలిపేందుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అసెంబ్లీలో సీనినటుడు ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యాలు సరికావు అన్నారు. బాలకృష్ణ ఇంట్లో కాల్పులు జరిగి ఇద్దరు గాయపడిన సమయంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి కాపాడినట్లు తెలిపారు. అలాగే బాలకృష్ణ సినిమా వీరసింహారెడ్డికి మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి టిక్కెట్టు రేట్లు పెంచారన్నారు. ప్రజా సమస్యలపై కాకుండా అసెంబ్లీని ఇలాంటి వ్యాఖ్యాలకు వాడుకోవడం మనదౌర్భాగ్యం అన్నారు. గ్రామస్థాయి నుండి డిజిటల్ బుక్‌ను ప్రజల వద్దకు ప్రతి కార్యకర్త తీసుకెళ్లాలని ప్రజలందరు వారి సమస్యలు తెలిపేందుకు డిజిటల్‌బుక్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్య క్రమంలో వైసీపీ నాయకులు గోట్లూరు సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, డా.శీలం సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడి, దురలవాట్ల కారణంగా గుండెజబ్బులు పెరిగిపోతున్నాయి

కర్నూలు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి వ్యాయామాన్ని ప్రతి ఒక్కరు తమ జీవితంలో భాగస్వామి చేసుకోవాలని కర్నూలు ఎంపి బస్తిపాటినాగరాజు సూచించారు. కర్నూలు నగరంలోని ఎక్యాంపులో గల కర్నూలు హార్ట్ ఫౌండేషన్‌లో నిర్వహించిన ప్రపంచ హృద్రోగ దినోత్సవ వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్, హార్ట్ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు ఎన్‌టిఆర్ యూనివర్శిటీ విసి డాక్టర్‌చంద్రశేఖర్లతో కలిసి ఎంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, దురలవాట్ల కారణంగా రోజురోజుకు గుండె జబ్బులు పెరిగిపోతున్నాయన్నారు. 50శాతం మంది గుండెజబ్బులతో మరణిసుండటం బాధాకరమన్నారు. ప్రతి రోజు 40నిమిషాల పాటు నడవటం, యోగా చేయడంతో పాటు సరైన ఆహార నియమాలు పాటిస్తే హృద్రోగ సమస్యలు తలెత్తవని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అపోపో హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా.ప్రతాప్‌శరత్, హార్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు కల్లూర చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు డా.భవానీప్రసాద్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాత సేవలో బీసీ రాజారెడ్డి

– మంగళవారంపేట అమ్మవారి శాలలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
– ముఖ్యఅతిథిగా హాజరయిన బీసీ రాజారెడ్డి

బనగానపల్లె, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః

బనగానపల్లెపట్టణం మంగళవార పేటలోని శ్రీవాసవీమాత కన్యకాపరమేశ్వరి ఆలయంలో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దసరా పండుగ సందర్భంగా వాసవీమాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారంపేట ఆర్యవైశ్యసంఘం ఆహ్వానమేరకు బీసీ రాజారెడ్డి శ్రీవాసవీమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం పేట ఆలయాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసిన కమిటీ సభ్యులను అభినందించారు. మంగళవారం పేట శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం అత్యంత పూరాతనమైందని ఈ ఆలయానికి విశిష్ట ప్రాముఖ్యత ఉందన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్యసోదరులతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. అలాగే బనగానపల్లె రూరల్ సర్కిల్ సిఐ మంజునాథ్‌రెడ్డి దంపతులు శ్రీవాసవీమాతన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న మంగళవారపేట ఆర్యవైశ్యసోదరులను ప్రత్యేకంగా అభినందించారు. ఆర్యవైశ్యసోదరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ప్రజలకు పోలీసు సేవలు అందిస్తున్న ఆత్మకూరు ఎస్ఐ

: 2023లో తప్పిపోయిన శాంతిబాయిని భర్తకు అప్పగింత
: తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలలో విధి నిర్వహణలో ఎస్ఐ వెంకట నారాయణరెడ్డి
: తప్పిపోయిన కేసును చేదించిన ఎస్ఐని అభినందించిన జిల్లా ఎస్పీ

ఆత్మకూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త: రాష్ట్రంలో నవరాత్రులు బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రాలలో పోలీసుశాఖ ఎంతో కీలకంగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. 2023 సంవత్సరంలో తప్పిపోయిన శాంతిబాయిని భర్తకు అప్పగించి విధి నిర్వహణలో ప్రజలకు పోలీసు సేవలు అందిస్తామని మరోసారి నిరూపించుకున్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని పట్టణంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటనారాయణరెడ్డి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో బందోబస్తూ నిర్వహించేందుకు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అక్కడికి విధులు నిర్వహించేందుకు పంపించారు. 16.05.2023 సంవత్సరంలో శాంతిబాయి కనిపించడం లేదని ఆమె మొదటి భర్త కొడుకు కాశీవిశ్వేశ్వరనాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి వివిద రకాల పోలీసులు దర్యాప్తు చేసి తప్పిపోయిన మహిళ ఆచూకి కనిపించలేకపోయింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా విధి నిర్వహణలో ఉంటూ తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న శాంతిబాయిని గుర్తించి ఆమె భర్తను పిలపించి పిసి 4003 స్వర్ణ మహిళ కానిస్టేబుల్ సహాయంతో తిరుపతి తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆమె భర్తకు అప్పగించడం జరిగిందని గుర్తు చేశారు. సుమారు రెండు సంవత్సరాల నాలుగు నెలల నుంచి ఆచూకి కనిపించకపోయిన ఆ మహిళను గుర్తించినందుకు విధి నిర్వహణలో ఎక్కడా ఆలసత్వం వహించకుండా ప్రజలకు పోలీసు సేవలు విస్తృతంగా కొనసాగిస్తాం అనే మాటను మరోసారి నిరూపించుకోవడంతో ఎస్ఐ వెంకట నారాయణరెడ్డిని నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షెరాన్, ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్, సిఐ రాములు అభినందించారు. ప్రజలకు సేవలు అందించేందుకు పోలీసుశాఖ కీలకంగా విధి నిర్వహణలో ఉంటూ బాధ్యతో పనిచేయడమే తమ లక్ష్యమని ఎస్ఐ వెంకట నారాయణరెడ్డి తెలిపారు.

అతివృష్టితో.. పత్తి రైతు కుదేలు..

- ఎడతెరిపి లేకుండా కురిసిన వరం
- చెట్టుపైనే కుళ్లిన పత్తికాయలు
- రైతులకు లక్షాలాది రూపాయల పంట నష్టం
- నాలుగు మండలాల్లో ఇదే పరిస్థితి...
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

మంత్రాలయం, సెప్టెంబరు28, ప్రభాతవార్త; రైతు పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారయ్యింది. వస్తే అతివృష్టి లేకపోతే అనావృష్టితో పొలాలను నమ్ముకున్న రైతుకు కష్టాలు తప్పడం లేదు. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఓ మోస్తారుగా కురిసిన వర్షం ప్రస్తుతం పంట చేతికి వచ్చే సమయంలో మాత్రం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. సుమారు రెండు నెలలుగా కురుస్తున్న వర్షానికి పత్తి రైతు కుదేలయ్యాడు.

రూ.లక్షలు పెట్టుబడి పెట్టి పత్తి పంట సాగుచేస్తే చివరికి అతివృష్టితో పంట నాశనం అయ్యింది. మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం తదితర నాలుగు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రైతులు సాగుచేసిన పత్తి పొలాల్లో వర్షపునీరు నిల్వ ఉండడంతో పత్తి కాయలు, మొగ్గలు పూర్తిగా రాలిపోయాయి. ఇప్పటివరకు రైతు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల పిచికారి చేయడానికి రూ.లక్షలు ఖర్చు చేశాడు. ఒక వారం రోజుల్లో పత్తి పంట చేజికి వస్తున్న తరుణంలో భారీ వర ం వచ్చి నోటికాడికి వచ్చిన కూడును తీసుకెళ్లినట్లు రైతు ఆవేదన చెందుతున్నాడు. వ్యవసాయశాఖ అధికారుల లెక్కల ప్రకారం మంత్రాలయం మండలంలో 20 వేల హెక్టార్లలో రైతులు పత్తి పంటను సాగుచేశారు. అలాగే కౌతాళం మండలంలో 22 వేల హెక్టార్లు, కోసిగి మండలంలో 9 వేల హెక్టార్లు, పెద్దకడబూరు మండలంలో పత్తి పంటను సాగుచేసినట్లల అధికారులు గుర్తించారు. అయితే ఇందులో సుమారు 90 శాతం పత్తి పంట అనావృష్టి కారణణగా పాడై పోయింది. చెట్టుపైనే పత్తికాయలు కుళ్లిపోయాయి. పగిలిన పత్తి చెట్టుపైనే మొలకలు వచ్చాయి. కావునా ప్రభుత్వం స్పందించి పత్తి రైతుల కష్టాలను గుర్తించి రైతులకు పంట నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

లారీ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

చాగలమర్రి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :

చాగలమర్రి పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాలు సమీపంలో లారీ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఎస్ఐ సురేష్, టిడిపి రాష్ట్రమైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌బాషలు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం లారీ యజమానులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. లారీ ఓనర్ల సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ఖచ్చితంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ముల్లా అజీం,కొలిమి హుసేన్‌వలి,మౌలాలి, హనీఫ్, దాదాబీడి మహబుబ్‌బాష,టిఎన్ఎల్ పుల్లయ్య, అమీర్, నాగూర్, కరిముల్లా,జల్సా గౌస్, లారీ యజమానులు ఉప్పుమాబాష, పెద్దమహమ్మద్, చిన్నమహమ్మద్, కరిముల్లా, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

నేరప్రవృత్తికి స్వస్తిపలకాలని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

కర్నూలు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి : కర్నూలు జిల్లా ఎస్పి విశ్రాంతపాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు, నేరచరిత్ర గల వారికి, చెడు నడత గలవారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తిపలకాని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠినచర్యలు తీసుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

అహోబిల క్షేత్రంలో వైభవంగా తిరునక్షత్రం

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః దేశంలోనే ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఆదివారం దిగువ అహోబిలంలో మొదటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ అధివన్ శఠగోప యతీంద్ర మహాదేశికన్ స్వాముల వారి తిరునక్షత్రం ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల స్వామి ఆధ్వర్యంలో ఆలయ వేదపండితులు పూజలుచేసి ఉత్సవం నిర వ్హించారు. ఈకార్యక్రమంలో ఆలయ మణియార్ సౌమ్య నారాయణ్, అహోబిలం దేవస్థానం అధికారులు, అహోబిలం మఠం అధికారులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాళారాత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీచౌడేశ్వరీ మాత

బనగానపల్లె, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఉదయాన్నే సుప్రభాతసేవతో అమ్మవారిని మేలుకోల్పి ప్రాతకాలది విశేషపూజ అష్ట ఐశ్వర్య మహామంగళనీరాజనం, తీర్థప్రసాదవినియోగం చేయడం జరిగింది. 7వరోజు అమ్మవారు కాళారాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా సాయంత్రం ప్రాకార రథోత్సవం నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి పర్యవేక్షించారు.

ప్రజల పక్షాన పోరాడే పార్టీ వైఎస్సార్‌సీపీ

– వైసీపీ డిజిటల్ ఈక్యూఆర్ కోడ్ పోస్టర్‌ను అవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న వంచనపై పోరాడే పార్టీ వైఎస్సార్‌సీపీ అని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న ప్రతి అధికారి, పచ్చ కూటమి నాయకులు వివరాలు డిజిటల్ బుక్‌లో నమోదు చేస్తున్నామన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలు పాల్పడుతున్న ఏ ఒక్కరిని విడిచిపెట్టం అందరి లెక్కలు సరిచేస్తాం. సమయం వచ్చిన తరువాత వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ ఒక్కరు అధైర్యపడవద్దు మీకందరికి వైఎస్సార్‌సీపీ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. మన నాయకుడు మళ్లీ ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయనలో మార్పు చుస్తారని ఆ మార్పు 2.0 తప్పక అమలు చేస్తారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు యూరియా అందించలేక గిట్టుబాటు ధర చెలి ంచలేని చేతగాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. వైసీపీ ఎప్పటికి ప్రజల పక్షాన పోరాటం చేసే ఏకైక పార్టీ అని తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాయిద్ వుశేన్, బనగానపల్లె నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ అబ్దుల్ ఖైర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్రయువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్‌రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ మైనార్టీ విభాగం అధ్యక్షులు అనిల్, మండల వైసీపీ కన్వీనర్ సన్నాల జనార్ధన్‌రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వైసీపీ నాయకులు ఎల్వి సుధాకర్‌రెడ్డి, గులాబ్ నబి పేట రఘునాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క రక్తగాయం గాకుండా.. బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి

– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్

ఆలూరు, సెప్టెంబరు28, ప్రభాతవార్త; రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టగాంచిన దేవరగట్టు బన్ని ఉత్సవాల్లో ఒక్క రక్తగాయం కూడా గాకుండా బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్‌లు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టు కొండలో వెలిసిన శ్రీ మాల మల్లేశ్వరస్వామివారిని వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ దంపతులను గజమాలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన అక్టోబర్ 2వ తేదీన అర్ధరాత్రి జరిగే దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వరస్వామి బన్ని ఉత్సవాలు తిలకించేందుకు అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారన్నారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్, అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేశారన్నారు. నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల భక్తుల ఆధ్వర్యంలోనే ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. అలాగే గతంలో దేవరగట్టులో శ్రీ మాల మల్లేశ్వరస్వామి హుండీ డబ్బులను కొందరు స్వాహా చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి జరగకుండా పటిష్టంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నెరణికి, నెరణికితండా, కొత్తపేట గ్రామాల ఆధ్వర్యంలో దేవరగట్టుకు చైర్మన్‌ను ఎంపికచేసేలా అధిష్టానానికి తెలియజేస్తామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ బన్ని ఉత్సవాలను కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హొళగుంద టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవిందుగౌడ్,

హెబ్బటం యువ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేంద్రగౌడ్, టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య, నాయకులు బెంగళూరు కిషోర్, హెబ్బటం అయ్యాళప్ప, జడ్డి నాగప్ప, గజ్జల్లి గిరిమల్ల, పోతప్ప అన్ని గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.